సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
90324 97123
నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

తిరుమలేశుని దర్శించుకున్న వాసుపల్లి


తిరుమలలో వాసుపల్లి గణేష్‌కుమార్

డాబాగార్డెన్స్: తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామిని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ గురువారం దర్శించుకున్నారు. స్వామికి నిర్వహించే పవిత్రోత్సవాల తొలి పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అందరికీ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కనుల పండవగా దేవమాత మోక్షారోపణ ఉత్సవాలు


ఉత్సవంలో దేవమాత పల్లకితో బిషప్ చర్చి ఫాదర్లు

కంచరపాలెం: జ్ఞానాపురంలో గురువారం దేవమాత మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ఉత్సవాన్ని తిలకించడానికి అనేక మంది భక్తులు సెయింట్ పీటర్స్ ప్రాంగణంలో పునీత పేతురు ప్రధాన దేవాలయానికి చేరుకున్నారు. పారిస్ పాస్టిల్ కౌన్సిల్ (పీపీసీ) ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో స్థానిక అసోసియేషన్లు ప్రదర్శించిన వివిధ వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఉత్సవాన్ని పురస్కరించుకుని రెవరెండ్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్ నేతృత్వంలో విశాఖ అగ్రపీఠాధిపతులు రెవరెండ్ ఫాదర్ డాక్టర్ పొలిమేర జయరావ్ ప్రత్యేక ప్రార్థనలకు ప్రాధాన్యం ఇచ్చారు. ముందుగా పతాకావిష్కరణ దివ్య పూజాబలి నిర్వహించారు. వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాయంత్రం జరిగిన పండగలో పలువురు ఫాదర్లు సందేశం అందించారు. విచారణ సహాయ గురువులు, పీపీసీ సభ్యులు పనులు పర్యవేక్షించారు.

నేడు దిబ్బలపాలెం రామాలయంలో శ్రావణం పూజలు


బంగారమ్మ

డాబాగార్డెన్స్: జీవీఎంసీ 29వ వార్డు జగదాంబ జంక్షన్ దరి దిబ్బలపాలెంలో గల సంతాన కోదండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు చందక అప్పలరాజు తెలిపారు. ఆలయంలో గల బంగారమ్మకు ఉదయం 8 గంటలకు జలాభిషేకం, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహిస్తామన్నారు. పూజలో పాల్గొనే మహిళలకు అప్పలరాజు, శ్రీదేవి దంపతులచే చీర, జాకెట్, గాజులు, పసుప కుంకుమ అందజేయనున్నట్టు పేర్కొన్నారు.

యువకుడి ఔదార్యం

అనారోగ్యంతో బాధపడుతున్న యువతికి ఆర్థిక సాయం


శ్రావ్యకు ఆర్థిక సాయం చేస్తున్న హర్షసాయి

డాబాగార్డెన్స్: అందరూ జెండా పండగ వేడుకల్లో ఉండగా ఓ యువకుడు యువతను సమాజ సేవలో భాగస్వామ్యం చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నాడు. ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న శ్రావ్యకు ఆర్థిక సాయం చేసి అందరి మెప్పు పొందాడు నగరానికి చెందిన హర్షసాయి. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శ్రావ్య ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆ కుటుంబం గురించి తెలుసుకున్న హర్షసాయి శ్రావ్యను పరామర్శించి కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడి, వైద్యానికి అయ్యే ఖర్చు అడిగి తెలుసుకున్నాడు. తన పరిధి మేరకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందజేశాడు.

త్యాగధనుల స్ఫూర్తి.. స్వాతంత్య్ర దీప్తి

ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం • త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన సంస్థలు, కార్యాలయాలు, విద్యా సంస్థలు

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పలు చోట్ల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. సంస్థలు, కార్యాలయాలు, విద్యా సంస్థల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. భరత మాత దాస్య శృంఖలాలు వీడిన రోజును ఘనంగా జరుపుకున్నారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలొడ్డిన త్యాగధనులను స్మరించుకుని వారికి నివాళులు అర్పించారు. వారి స్ఫూర్తిని కొనసాగించాలని ప్రతిన బూనారు.


కనకమహాలక్ష్మి దేవస్థానంలో ముువ్వన్నల జెండా ఎగురవేస్తున్న ఈవో శ్రీనివాసులరెడ్డి


జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్


పాపాహోంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధ్యక్ష, కార్యదర్శులు

మహారాణిపేట: మహారాణిపేటలో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖాధికారి ఎస్.వి.రమణ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీపీఆర్‌వో, సహాయ సంచాలకులు, సెట్విస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి చికిత్సాలయంలో..

మహారాణిపేట ప్రకృతి చికిత్సాలయంలో గురువారం భారతీయ జనతా పార్టీ, శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చర్ అకాడమీ సంయుక్త నిర్వహణలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. డాక్టర్ ఎస్.లక్ష్మీనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. బీజేపీ వైద్య విభాగం రాష్ట్ర కన్వీనర్ రూపాకుల రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు, దేవర చంద్రశేఖరరావు, డాక్టర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. భగత్ సింగ్ వేషధారణలో గీత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.

నాల్గో తరగతి ఉద్యోగుల కార్యాలయంలో..

కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ప్రభుత్వ నాల్గో తరగతి ఉద్యోగుల కార్యాలయంలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడు నమ్మి శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈగల శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఒమ్మి పెద్దారావు తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో..

కేజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన సిబ్బందికి సూపరింటెండెంట్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ఆర్ఎంవో డాక్టర్ ధవళ భాస్కరరావు, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బి.కిరణ్, ఏవో మంగరాజు, మేనేజర్ పి.ఎం.జవహర్‌లాల్, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటవీధి ఉర్దూ పాఠశాలలో..

జగదాంబ: జీవీఎంసీ 39వ వార్డు కోటవీధి ఉర్దూ పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎ.ఎస్.కె. ఫౌండేషన్ అధ్యక్షుడు ఆజాద్ ఆధ్వర్యంలో జెండా ఎగురేశారు. అనంతరం విద్యార్థులకు పాటలు, ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.


స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణల్లో రవీంద్ర భారతి విద్యార్థులు

జ్ఞానాపురంలో..

కంచరపాలెం: జోన్–5 జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో గురువారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జెడ్సీ ఆర్‌జీవీ కృష్ణ జెండా ఎగరేసి వందన సమర్పణ చేశారు.

41వ వార్డులో..

జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం డయాస్‌వీధి, సెబాస్టియన్‌కాలనీ, జ్ఞానాపురం రైల్వేస్టేషన్ ఆటో స్టాండ్ తదితర ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ పాల్గొని పతాకావిష్కరణ చేశారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డుల్లో..

అల్లిపురం: జీవీఎంసీ 34వ వార్డులో వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో భూపేష్‌నగర్, తారకరామకాలనీ, కొబ్బరితోట వాడబలిజ సంఘం ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

- నూకమాంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు మొయ్యేటి తాతబ్బాయి జెండా ఆవిష్కరించారు.
- యాసిన్ బాబా దర్గా వద్ద జరిగిన కార్యక్రమంలో ముస్లిం యువత పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు.
- సాయిబాబా గుడి వీధిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కర్రి నీలకంఠం, బొడ్డు పోలారావు పాల్గొని జెండా ఆవిష్కరించారు.
- అల్లిపురం మెయిన్‌రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రాము, పీవీఎన్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వార్డులో సీనియర్ సిటిజన్ పీల శంకరరావును ఘనంగా సత్కరించారు.
- బంగారుమెట్ట శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోను, జీవీఎంసీ ఎంజీఎం హై స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలోను వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి పాల్గొని జెండా ఆవిష్కరించారు.
- బంగారుమెట్ట, కమ్యూనిటీ హాల్ వద్ద వార్డు నాయకుడు కణితి బ్రహ్మం ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు బొల్లవరపు జాన్‌వెస్లీ జెండా ఆవిష్కరించారు.


శంకరరావును సత్కరిస్తున్న రాము

పాపాహోంలో..

పాపాహోంలో హోం అధ్యక్షుడు డి. సూర్యప్రకాశరావు జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ పోటీల్లో విజేతలైన చిన్నారులకు బహుమతులు అందజేశారు.

రవీంద్ర భారతిలో..

డాబాగార్డెన్స్‌లో గల రవీంద్ర భారతి స్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు పి.శారదారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేశ నాయకుల వేషాల్లో చిన్నారులు ఆకట్టుకున్నారు.

సీపీఐ కార్యాలయంలో..

స్వాతంత్రోద్యమకారుల కలలను నేటి తరం యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అభిప్రాయపడ్డారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం అల్లిపురం సీపీఐ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కార్యవర్గ సభ్యులు అత్తిలి విమల, కసిరెడ్డి సత్యనారాయణ, జీవీఎస్‌జే అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మలేరియా కార్యాలయంలో..

మద్దిలపాలెం: మహారాణిపేటలో గల జిల్లా మలేరియా కార్యాలయంలో మలేరియా అధికారి తులసీరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఉత్తమ సేవలందించిన ఆరుగురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నగేష్ పట్నాయక్, నాగ శ్రీను, శేషుబాబు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

మువ్వెన్నల జెండా రెపరెపలు..

డాబాగార్డెన్స్: కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. పిల్లలకు పలకలు, పుస్తకాలు, స్వీట్లు, చాక్లెట్లు అందజేశారు. దేవస్థానం నుంచి సీనియర్ సహాయకుడు ఆర్. గణేష్‌కుమార్, సామవేద పండిట్ పంచముఖి శర్మ కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకున్నారు.

- వేంకటేశ్వరమెట్టపై నిర్వహించిన వేడుకల్లో శ్రీశయన సంఘం అధ్యక్షుడు తోట వాసుదేవరావు జాతీయ జెండా ఎగురవేశారు.
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జెండా పండగ వేడుకల్లో పార్టీ నగర అధ్యక్షుడు వజ్జిపర్తి శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు.
- స్వామి వివేకానంద సంస్థలో నిర్వహించిన వేడుకల్లో సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, అధ్యక్షుడు సూరాడ అప్పారావు జాతీయ జెండా ఎగురవేశారు. విద్యార్థులకు నోట్ బుక్స్, చాక్లెట్లు అందజేశారు.
- జీవీఎంసీ 37వ వార్డు రెల్లివీధిలో నిర్వహించిన వేడుకల్లో వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, మాజీ కార్పొరేటర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు చింతపల్లి పోతురాజు, వార్డు నాయకులు జెండా ఎగురవేశారు.
- పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ గుడి సమీపాన గల గాయత్రీదేవి చారిటబుల్ ట్రస్ట్‌లో చైర్మన్ కొణతాల శ్రీనివాస్ నేతృత్వంలో పలువురు నాయకులు, సంఘ సేవకులు జాతీయ జెండా ఎగురవేశారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
- విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ కె. గీతాంజలి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ వై.లక్ష్మి విద్యార్థినులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 39వ వార్డు పద్మానగర్ వద్ద నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నేత, సమష్టి స్వచ్ఛంద సేవా సొసైటీ అధ్యక్షురాలు కొల్లి సింహాచలం జాతీయ జెండా ఎగురవేసి పిల్లలకు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో..

రామ్‌నగర్‌లో గల హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్వీ రమణ, రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. పలువురు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘ కార్యాలయంలో..

గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘ కార్యాలయంలో సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు దాడి సత్యనారాయణ, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పెబ్బిలి రవికుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. కన్వీనర్ ఎస్ఐటీ తాతారావు, కార్యదర్శులు చిత్రాడ అప్పారావు, పేరూరి గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన కళాకారులు..

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురజాడ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో అల్లూరి విజ్ఞాన కేంద్రం వేదికగా నిర్వహించిన గ్రూప్ డ్యాన్స్, ఏకపాత్రాభినయం పోటీల్లో నాట్యదీపిక అకాడమీ విద్యార్థులు పోటీలో గెలుపొందారు. అకాడమీ వ్యవస్థాపకురాలు నరేంద్ర ఇంద్రాణి నేతృత్వంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం పలువుర్ని ఆకట్టుకుంది.

జీవీఎంసీ యూనియన్ కార్యాలయంలో..

జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, జీవీఎంసీ కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు వీవీ వామనరావు జాతీయ జెండా ఎగురవేశారు.

ప్రేమసమాజంలో..

ప్రేమసమాజంలో అధ్యక్షుడు బుద్ధ శివాజీ జాతీయ జెండా ఎగురవేశారు. ఏవీఎన్ కళాశాల సమీపాన గల ప్రేమసమాజం కుష్ఠు శరణాలయంలో కూడా జెండా ఎగురవేశారు. నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి బాలమోహన్‌దాస్‌తో పాటు పలువురు అతిథులు పాల్గొన్నారు.

మిలీనియంలో రక్తదాన శిబిరం..

సీతమ్మధార: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ద్వారకానగర్ మొదటి లైన్‌లోని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. మిలీనియం సంస్థ, విశాఖ బ్లడ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సంస్థ సీఈవో జి.శ్రీధర్‌రెడ్డి, సెంట్రల్ మేనేజర్ వారాడ రవికుమార్, పీడీ డి.రామ్ రవిశంకర్, డాక్టర్ ప్రవల్లిక (విశాఖ బ్లడ్ సెంటర్), చిన్నారి కాజలి, సిబ్బంది పాల్గొన్నారు.


పతాకావిష్కరణ చేస్తున్న డీపీఆర్‌వో ఎస్.వి. రమణ


జాతీయ పతాకాలతో డాక్టర్ ఎస్.లక్ష్మీనారాయణ తదితరులు


కార్యక్రమంలో పాల్గొన్న నాల్గో తరగతి ఉద్యోగులు ఒమ్మి శ్రీనివాసరావు తదితరులు


సెబాస్టియన్‌కాలనీలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ పూర్ణిమ


34వ వార్డులో జెండా ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ తోట పద్మావతి


సాయిబాబా దేవాలయం వద్ద జరిగిన వేడుకల్లో పాల్గొన్న కర్రి నీలకంఠం తదితరులు


కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న వజ్జిపర్తి శ్రీనివాసరావు


బంగారుమెట్ట సచివాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న జాన్‌వెస్లీ తదితరులు


సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న జేవీ సత్యనారాయణమూర్తి


స్వామి వివేకానంద సంస్థలో జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్


జాతీయ పతాకం ఎగరేస్తున్న జిల్లా మలేరియా అధికారి తులసీరాజ్


37వ వార్డు రెల్లివీధిలో ముువ్వన్నల జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ చెన్నా జానకీరామ్


39వ వార్డు పద్మానగర్‌లో చిన్నారులకు చాక్లెట్లు అందజేస్తున్న కొల్లి సింహాచలం


రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మిలీనియం సంస్థ అధినేత శ్రీధర్‌రెడ్డి

రెల్లి కులస్తులకు న్యాయం జరగాలి

డాబాగార్డెన్స్: ఎస్సీ వర్గీకరణలోనైనా రెల్లి కులస్తులకు న్యాయం జరగాలని పలువురు రెల్లికుల సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఏవీఎన్ కళాశాల సమీపాన రెల్లి వీధి అంబేడ్కర్ కల్యాణ మండపంలో గురువారం ఎస్సీ వర్గీకరణ అంశంపై రెల్లి, రెల్లి ఉప కులాల రాష్ట్ర నాయకులు సమావేశం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దశాబ్ద కాలంగా రెల్లీలు అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సమావేశాలు, ర్యాలీలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు రెల్లీల మొర వినిపించాలని తీర్మానించారు. రెల్లి నాయకుడు ఎస్. కల్యాణ


అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రెల్లికుల సంఘ నాయకులు

ముని అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జాతీయ, రాష్ట్ర రెల్లి నాయకులు డాక్టర్ డి. ఆడమ్స్, కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, వై. శ్రీనివాసరావు, ఇసుకపల్లి వెంకటేశ్వరరావు, పొడుగు కుమార్, మధు, బండి ఆది సురేంద్ర, బంగారి రవి శంకర్, కొట్నాన రవికుమార్, ఆకుల మాలతి, నీలాపు వెంకట్రావు, ప్రసాద్, డాక్టర్ వద్దాది సరోజిని, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

మెస్‌లో ఆహార నాణ్యత పరిశీలన

విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలల మెస్‌లో ఆహార నాణ్యతను చీఫ్ వార్డెన్ ఆచార్య ఎస్.హరినాథ్ స్వయంగా పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం మెస్‌కు వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న భోజనం రుచి, నాణ్యతను నేరుగా చూశారు. విద్యార్థులతో ఆయన మాట్లాడి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నారు. విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు.

కొనసాగుతున్న శ్రావణలక్ష్మి పూజలు


విశేష హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

డాబాగార్డెన్స్: కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 11వ రోజు శ్రావణ లక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాలు, నాదస్వర సుస్వరాల మధ్య ఉదయం 8.10 గంటలకు పూజలు ప్రారంభించారు. పలువురు ఉభయదాతలు విశిష్ట శ్రావణలక్ష్మి పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి, ఏఈవో వెంపలి రాంబాబు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మి వ్రతం

కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని వరలక్ష్మీ వ్రతం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, 9.30 నుంచి 10.30 గంటల వరకు రెండు విడతలుగా సామూహిక కుంకుమ పూజలు, శ్రీలక్ష్మీ హోమం నిర్వహించనున్నారు.

కిటకిటలాడిన మార్కెట్లు


పూర్ణామార్కెట్‌లో పువ్వులు కొనుగోలు చేస్తున్న మహిళలు

జగదాంబ/అల్లిపురం : శ్రావణ శుక్రవారం పూజల సందర్భంగా పూర్ణామార్కెట్, అల్లిపురం మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి. పూర్ణామార్కెట్‌లో పళ్లు, పూల అమ్మకాలు ఎక్కువగా జరిగాయి. ధరలు ఆకాశాన్ని అంటినా వినియోగదారులు కొనుగోళ్లు చేశారు. అరటిపళ్ల ధరలు ఆకాశాన్ని అంటాయి. డజను రూ. 100 నుంచి రూ. 120 వరకు కొనుగోళ్లు చేశారు. రద్దీని ట్రాఫిక్ పోలీసులు నియంత్రించారు. అలాగే అల్లిపురం మహాత్మాగాంధీ కూరగాయల మార్కెట్టు కొనుగోలుదారులతో కిటకిటలాడింది. పండ్లు, పూలు, కొబ్బరికాయలు, అరటి పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. కొబ్బరికాయ రూ.30 నుంచి రూ.50 వరకు సైజుని బట్టి విక్రయించారు. దేశవాళీ అరటి పండ్లు డజను రూ.100 నుంచి రూ.120, యాపిల్స్ అయితే కేజీ రూ.250 నుంచి రూ.300, సీతాఫలం రూ.100కి మూడు, పవ్వులు 50 గ్రాములు రూ.60 చొప్పున విక్రయించారు.


అల్లిపురం మార్కెట్‌లో పండ్లు కొనుగోలు చేస్తున్న మహిళలు

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ సౌత్
7997958342, 9912440606